



# విభారే

తెలుగు దినపత్రిక


VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 30-05-2024 సంపుటి : 06 సంచిక : 258 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఎపి ఎన్నికల కౌంటింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు



అమరావతి,మే29 : ఎపిలో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘంకౌంటింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది. భద్రతాబలగాలను రంగంలోకి దింపుతోంది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కావడంతో కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, బలగాలను పహారా పెడుతున్నారు. మూడు రోజులపాటు మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధించారు. విజయోత్సవాలను నిషేధించారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూము అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఇప్పటికే అధికారులకు సూచించారు. జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపుకు సంబంధించిన ఏర్పాట్లను ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలు సమీక్షించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. కౌంటింగ్ ప్రక్రియ చేపట్టేందుకు చేసిన, చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎన్నికల అధికారులు కోరారు. కౌంటింగ్‌కు వచ్చే ఆయా పార్టీల ఏజెంట్లు ముందస్తుగానే పాసులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కౌంటింగ్ వచ్చే అభ్యర్థులు, ఏజెంట్లు వాహనాలను కౌంటింగ్ కేంద్రం వద్దకు అనుమతించేందుకు ముందస్తుగానే పాస్లు తీసుకోవాలన్నారు. కౌంటింగ్

**కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**
**భారీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్న ఎన్నికల సంఘం**
**ఫలితాలను ఎప్పటికప్పుడు ప్రకటించేలా చర్యలు**
**మద్యం దుకాణాల మూసివేత..విజయోత్సవాల నిషేధం**

కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతిచ్చేది లేదన్నారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించేందుకు చేపట్టిన చర్యలను వివరించారు. ఈసారి భారీగా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రోఅబ్జర్వర్లు తదితరులతోపాటు ఇతర సిబ్బంది కౌంటింగ్ ప్రక్రియ అనుబంధ విధుల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా మధ్య ప్రక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సరైన విధంగా బ్యారికేడింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు, వాహనాల పార్కింగ్, మీడియా కేంద్రం ఏర్పాటు, రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడి ప్రణాళిక, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు అవసరమైన ఏర్పాట్లు, మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు తదితర అంశాలను వివరించారు. కౌంటింగ్ రోజు, ఆ తరువాత ఎంత వరకు అవసరమో అంతవరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఒకరు గెలిస్తే మరొకరు ఓడతారని, గొడవలు చేసినంత మాత్రాన ఫలితాలు తారుమారు కావన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేంత వరకు అభ్యర్థుల ఏజెంట్లు అందుబాటులో ఉండాలన్నారు.

# వికసిత భారత్..వికసిత బెంగాల్ కూడా ముఖ్యమే

**బెంగాల్లో బిజెపి అనూహ్యస్పందన లభిస్తోంది**
**మళ్లీ కేంద్రంలో మోడీ ప్రభుత్వమే వస్తోంది**
**చివరి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ వెల్లడి**




కోల్‌కతా,మే29( : పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా ఈసారి కనీవినీ ఎరుగనంతగా బీజేపీకి ప్రజల మద్దతు కనిపిస్తోందని, ప్రజల ఆదరణ అనూహ్యంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మరోసారి మోదీ సర్కార్ వస్తుంది‘ అనే స్పష్టమైన సందేశాన్ని ప్రజలు ఇచ్చారని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్ బుధవారంనాడు జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, కోల్‌కతాలో జరిపిన రోడ్‌షోలో ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికీ మరిచిపోనని చెప్పారు. “2024 ఎన్నికల్లో కోల్‌కతాలో మీతో పాల్గొంటున్న చివరి సమావేశం ఇది. ఇక్కడి నుంచి ఒడిశా, పంజాబ్ వెళ్తున్నాను. గురువారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఇవాళ మీ నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే మీ ఆశీస్సులు నావెంటే ఉన్నాయని బలంగా నమ్ముతున్నాను‘ అని ప్రజలను ఉద్దేశించి



మోదీ అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా ఇండియా పయనం సాగిస్తోందని, అందుకోసం వికసిత్ బెంగాల్ చాలా కీలకమని చెప్పారు. ఇది సాధ్యం కావాలంటే ఇదే విజన్ ఉన్న ఎంపీలను గెలిపించుకోవాలని, తద్వారా తమకు ఆశీస్సులు అందించాలని ప్రధాని కోరారు. బుజ్జగింపు రాజకీయాల కోసం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మండిపడ్డారు. ఓబీసీల హక్కులను ఊడలాక్కుని ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలనుకుంటోందన్నారు. ఓబీసీ సర్టిఫికెట్లను కోల్‌కతా కోర్టు రద్దు చేసిందని, జూన్ 1న వికసిత్ బెంగాల్‌కు ప్రజల ఓట్లే కీలకమని చెప్పారు. బెంగాల్ ప్రజలకు ఉద్దేశించిన అవకాశాలను చొరబాటుదారుల వరం కానున్నాయని మోదీ హెచ్చరించారు.

# కౌంటింగ్ కేంద్రాల్లో అప్రమత్తంగా ఉండాలి

**వైసిపి ఏజెంట్లకు సజ్జల హెచ్చరికలు**
**9న యధావిధిగా జగన్ ప్రమాణం ఉంటుందని వెల్లడి**

అమరావతి,మే29 :ఎన్నికల కమిషన్ రూల్స్ ప్రకారం కౌంటింగ్ సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని కౌంటింగ్ ఏజెంట్లకు వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకష్ణారెడ్డి సూచించారు. కౌంటింగ్ జరిగేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి.. అవతల పార్టీ వాళ్ళ ఆటలు సాగనివ్వకుండా జాగ్రత్తగా ఉండాలి అని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో కౌంటింగ్ ఏజెంట్లకు పార్టీ ముఖ్య నేతలు దిశానిర్దేశం చేశారు. కౌంటింగ్ ఏజెంట్ల సమావేశానికి ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖచ్చితంగా మళ్ళీ అధికారంలోకి వస్తున్నాం.. జూన్ 9వ తేదీన ప్రమాణస్వీకారం ఉంటుంది అందులో ఎలాంటి అనుమానం లేదు అని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. అలాగే, ఫలితాల ముందు తాత్కాలిక ఆనందాలకు తాము వెళ్లడం లేదని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఇక, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు తమకే పడ్డాయని.. టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారంటూ మండిపడ్డారు. వారంరోజుల తర్వాత రాష్ట్రానికి టీడీపీ పీడ విరగడ వుతుందని పేర్కొన్నారు. అయితే, బీజేపీతో చంద్రబాబు పొత్తు తర్వాత ఆయనకు అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తుందని ఆరోపణలు గుప్పించారు. ఈసీ చంద్రబాబు వైరస్‌తో ఇన్ఫెక్ట్ అయిందంటూ సజ్జల మండిపడ్డారు. ఏపీలో ఎన్నికల కమిషన్ రూల్స్ ప్రకారం కౌంటింగ్ సమయంలో వైఎస్సార్‌సీపీ పోలింగ్ ఏజెంట్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ప్రత్యర్థి పార్టీ ఏజెంట్లతో అప్రమత్తంగా వ్యవహరించాలి. అవతలి పార్టీల ఆటలు సాగనివ్వద్దు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే కచ్చితంగా మళ్లీ అధికారంలోకి వస్తుంది. జూన్ తొమ్మిదో తేదీన ప్రమాణ స్వీకారం ఉంటుంది. అందులో ఎలాంటి అనుమానం లేదు’ అని వ్యాఖ్యలు చేశారు.

# ఓట్ల లెక్కింపులో ముందస్తు జాగ్రత్తలు

**హింసకు తావ్వులేకుండా చర్యలు**
**రాష్ట్ర అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు**

అమరావతి,మే29 ఏపీలో ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి హింసాత్మక ఘటనలకూ తావులేకుండా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై దిల్లీ నుంచి ఈసీ ఉన్నతాధికారులు పలుమార్లు సమీక్షలు నిర్వహిస్తున్నారు. సీఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టేలా కేంద్ర ఎన్నికల కమిషన్‌లోని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సమీక్ష చేపట్టారు. త్వరితగతిన కచ్చితమైన ఫలితాల ప్రకటనకు, శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటి వరకూ చేసిన ఏర్పాట్లపై దిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆయన ఆరా తీశారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా, రాష్ట్ర పోలీసు నోడల్ అధికారి ఏడీజీ శంకబ్రత బాగ్చి సహా అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు అధికారులు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు హాజరయ్యారు.

# కౌంటింగ్ రోజున వైసీపీ ఏజెంట్లు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి : సజ్జల



అమరావతి : ఏపీ ఎన్నికల ఫలితాల రోజున వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు, వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కుట్రలు, కుతంత్రాలతో అధికారంలోకి రావాలన్న టీడీపీ ఆలోచనలకు భిన్నంగా వైసీపీ ఏజెంట్లు పనిచేయాలని కోరారు. ప్రత్యర్థులు చేసేది ధర్మయుద్ధం కాదని అన్నారు. ఒక్క ఓటు కూడా నష్టపోకుండా చూడాలని వెల్లడించారు. పోలింగ్ రోజు నుంచి ఈసీ అన్యాయంగా ఎటు పోతుందో గమనిస్తున్నామని, పార్టీ శ్రేణులు ప్రత్యర్థి పార్టీ ఏజెంట్లను గమనిస్తూ, వారి అక్రమాలను అడ్డుకోవాలని తెలిపారు. మళ్లీ జగనే అధికారంలోకి రానున్నారని, 9న ప్రమాణ స్వీకారం ఉంటుందని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని పేర్కొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబు

**స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు**
**కౌంటింగ్ నిర్వహణపై నేతలతో టెలీకాన్ఫరెన్స్**



అమరావతి,మే29 ): విదేశ్శ పర్యట ముగించుకుని చంద్రబాబు నాయుడు హైదరాబాద్ చేరుకున్నారు. ఆయనకు శంషాబాద్ విమానాశ్రయంలో టిడిపి శ్రేణులు స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పోలింగ్ తర్వాత సైలెంట్‌గా ఉన్న టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు తొలిసారి స్పందించారు. ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి..? అనేదానిపై ఒకే ఒక్క మాటలో చెప్పేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ వచ్చిన చంద్రబాబు.. టీడీపీ ముఖ్యనేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 31న 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజక వర్గాల చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించ నున్నట్టు చంద్రబాబు తెలిపారు. బుధవారం అమెరికా నుంచి వచ్చీ రాగానే చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు కీలక అంశాలపై సూచనలు చేశారు. జూన్ 1వ తేదీన జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ రెండు కార్యక్రమాలకు వెంటనే ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. పోస్టల్ బ్యాలెట్‌ల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్‌లపై వెంటనే వైసీపీ చేస్తున్న రాద్ధాంతం పట్ల అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఓటమికి వైసీపీ నేతలు కారణాలు వెతుకుతున్నారని చంద్రబాబు అన్నారు. ఎన్నికల కమిషన్, పోలీసుల తీరుపై అందుకే విమర్శలు చేస్తున్నారని నేతలు చెప్పారు. కౌంటింగ్ రోజు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఈసీకి, డీజీపీ కు లేఖ రాయాలని టీడీపీ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి అబ్జర్వర్‌ను నియమించాలని టీడీపీ డిమాండ్ చేసింది. 175 నియోజకవర్గాలకు 120 మంది మాత్రమే పరిశీలకులను నియమించడం పట్ల టీడీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. వెంటనే అన్ని నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించాలని లేఖ రాయాలని చంద్రబాబు నిర్ణయించారు. రేపు సాయంత్రం అమరావతికి చంద్రబాబు బయలుదేరనున్నారు.ఇదిలావుంటే టిడిపి అధినేత చంద్రబాబు విదేశీ పర్యటనను ముగించుకొని బుధవారం శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చారు. పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. ఎపిలో ఎన్నికల ప్రచారం, పార్టీ వ్యవహారాలతో బిజీగా గడిపిన చంద్రబాబు కొంతకాలం విశ్రాంతి కోసం ఈ నెల 19న విదేశాలకు వెళ్లారు.

# చల్ల.. చల్లని కబురు.!

**ఆంధ్రాలోని ఈ ప్రాంతాలకు ఉరుములతో కూడిన జల్లులు..**



నైరుతి ఋతుపవనాల ఉత్తర పరిమితి పయనం 8 డిగ్రీల ఉత్తర అక్షాంశం/ 60 డిగ్రీల తూర్పు రేఖాంశం, 07 డిగ్రీల ఉత్తర అక్షాంశం/ 75 డిగ్రీల తూర్పు రేఖాంశం, 08 డిగ్రీల ఉత్తర అక్షాంశం/ 80.0 డిగ్రీల తూర్పు రేఖాంశం, 13 డిగ్రీల ఉత్తర అక్షాంశం/ 84.5 డిగ్రీల తూర్పు రేఖాంశం, 16 డిగ్రీల ఉత్తర అక్షాంశం/ 87.5 డిగ్రీల తూర్పు రేఖాంశం, 18.5 డిగ్రీల ఉత్తర అక్షాంశం/ 90 డిగ్రీల తూర్పు రేఖాంశం, 21.0 డిగ్రీల ఉత్తర అక్షాంశం/ 92.5 డిగ్రీల తూర్పు రేఖాంశం గుండా వెళుతుంది.వచ్చే 24 గంటల్లో కేరళలో రుతుపవనాల ప్రారంభానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. నైరుతి రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలకు, మాల్దీవుల్లోని మిగిలిన భాగాలు, కొమోరిన్ ప్రాంతంలోకి మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. లక్షద్వీప్ ప్రాంతంలోని కొన్ని ప్రాంతాలు, కేరళ, అదే సమయంలో మరికొన్ని భాగాలు నైరుతి, మధ్య బంగాళాఖాతం, ఈశాన్య బంగాళాఖాతం, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలు విస్తరించడానికి అనుకూలంగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో పశ్చిమ దిశగా గాలులు వీస్తున్నాయి.

# మే 31న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీ!

అమరావతి,మే29 :ఆంధ్రప్రదేశ్ లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈక్రమంలో ఈ నెల 31న టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు భేటీ కానున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పోలింగ్ జరిగిన తీరుపై ఇరువురు నేతలు సమీక్షించను న్నట్లుసమాచారం.బుధవారం విదేశీ పర్యటన ముగించుకుని చంద్రబాబు దంపతులు హైదరాబాద్ కు చేరుకున్నారు. రేపు అమరావతికి చంద్రబాబు వెళ్లనున్నా రు. మరోవైపు ఎపిలో ఎవరు గెలుస్తారని కోట్లలో బెట్టింగ్ పెడుతున్నారు.వైసిపి, కూటమి నేతలు తమ గెలుపుపై ధీమాగా ఉన్నారు.జూన్ 4న ఫలితాలు రానున్నాయి.



# సంపాదకీయం

గురువారం 30-05-2024

## ప్రజా సమస్యలపై పెదవి విప్పాల్సిన సమయమిదే !

ఎన్నికల అంకం పూర్తి కావస్తున్న తరుణంలో ప్రజల సమస్యలను ప్రస్తావించి పరిష్కరించే దిశగా అన్ని పార్టీలు ఆలోచించాలి. ఓ రెండేళ్లపాటు రాజకీయాలను పక్కన పెట్టి వళ్లు వంచి పనిచేయాలి. అన్ని పార్టీలు ఇది అలవాటు చేసుకోవాలి. అప్పుడే దేశానికి మేలు చేసినవారు అవుతారు. అలాకాకుండా ఇంకా తమ రాజకీయాలను ప్రయోగిస్తూ పోతే ప్రజలు కూడా సమయం కోసం వేచిచూస్తారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న బిజెపి, అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీలు ప్రజల సమస్యలే ఎజెండాగా పనిచేయాలి. ఈ క్రమంలో ఎవరు ఏ పార్టీలోకి మారినా ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజలు కేవలం పాలనా తీరును మాత్రమే చూస్తున్నారు. తాయిలాలకు కూడా లొంగడం లేదు.తాయిలాలు ఇచ్చి..అభివృద్దిని పక్కన పెట్టిన నేతలను దూరం పెడుతున్నారు. అలాగే ప్రజల సమస్యలు, ధరలు, పన్నులు తదితర అంశాలు కూడా ఎన్నికల్లో ప్రధాన ప్రచారంగా మారాయి. పరస్పర విమర్శలు ఎన్ని చేసుకున్నా..ప్రజల్లో ఉన్న ఆలోచనలకు అనుగుణంగానే ఓట్లు పడివుంటాయి. జూన్1తో ఏడోదశ పోలింగ్ ముగుస్తుంది. అనంతరం 4న ఓట్ల లెక్కింపు జరిగి..మధ్యాహ్నానికి ఎవరు విజేతలో తేలనుంది. అయితే ప్రధానంగా అధికార బిజెపి ఎక్కడా తన ప్రచారంలో పెరుగుతున్న ధరలు,నిరుద్యోగం వంటి సమస్యలను ప్రసతావించలేదు. రాముడిని సెంటిమెంటుగా వాడుకుంది. పాక్‌ను వాడుకుంది. పుస్తెమట్టెలను వాడుకుంది. కాంగ్రెస కూటమి బలహీనతలను ప్రచారంలో పెద్దవిగా చేసి చూపింది. కాంగ్రెస్ మాత్రం నిరుద్యోగం, ధరలు, రాజ్యాంగం, ఆదానీ అంబానీలకు దేశ సంపద దోచిపెట్టడం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. అయితే ఈ అంశాల ప్రభావం ఎలా ఉందన్నది ఇప్పుడే చెప్పలేం. అందుకే రాజకీయ నేతలు అటుఇటుగా మారినా ప్రజలు పట్టించుకోలేదు. పరస్పరం తిట్టిపోసుకున్నా పట్టించుకోలేదరే చెప్పాలి. అలాగే ప్రధానంగా ప్రజల సమస్యలను ఏ పార్టీ కూడా పెద్దగా ప్రచారం చేయలేదు. అందుకే రాజకీయాల్లో బంధాలు శాశ్వతంగా నిలబడడం లేదు.. అటువారు ఇటు ఇటువారు అటు మారుతున్నారు. అధికారం ఉన్న పార్టీల్లోకి వలసలు పెరిగాయి. ఎవరిపై రాజకీయ ప్రేమలు శాశ్వతంగా ఉండవని మాత్రం గుర్తించాలి. ఇక తెలంగాణను తీసుకుంటే ..కాంగ్రెస్‌కు అధికారం రావడంతో పలువురు అధికార పార్టీలో చేరుతున్నారు. ఓట్లు కొల్లగొట్టేం దుకు ఎవరు పార్టీలు మారినా పట్టించుకోలేదు. ఎన్నికలను చూస్తుంటే ప్రజలపట్ల అన్ని పార్టీలు ప్రేమలు ఒలకబోస్తున్నాయి. ఎన్నికల ముందున్న ప్రేమలు ఎన్నికలయ్యాక నిలబడడం లేదు. కులాల వారీగా రాజకీయ ప్రేమలను ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. అధికారంలో ఉండగా బిఆర్ఎస్ ఇలాగే వ్యవహరించింది. ప్రజలను పట్టించుకోలేదు. కేవలం కుటుంబ సంక్షేమమే పాలనగా చూసింది. ఇప్పుడు గగ్గోలు పెట్టినా ఆ పార్టీ గురించి ప్రజలు పట్టించు కోవడం లేదు. ఆదిలాబాద్‌లో పత్తిరైతులపై లాఠీఛార్జిని ఖండించిన బిఆర్ఎస్ నేతలు..గతంలో అసలు నడ్డినే విరిచారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో రైతుల ఉసురు తీసారు. భూములను గుంజుకున్నారు. లాఠీ ఛార్జీలు చేశారు. కోర్టుల చుట్టూ తిప్పారు. జైళ్లలో పడేశారు. ఖమ్మం జిల్లాలో కాల్పులు జరిపారు. మద్దతు ధరలు ఇవ్వలేదు. సకాలంలో గింజలు కొనలేదు. ఇవన్నీ మరచిన బిఆర్ఎస్ నేతలు చిలకపలుకులు పలుకుతున్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజలపై కపటప్రేమను ఒలకబోసారు. ఇవన్నీ అనుభవించిన ప్రజలు బిఆర్ఎస్ అనే పార్టీని, కెసిఆర్ అనే నాయకుడిని ఇంకా నమ్ముతారని అనుకుంటే పొరపాటే. అలాగే తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ మెల్లగా సైడ్ ట్రాక్ పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. బిఆర్ఎస్ బాటలోనే బిజెపి కూడా విమర్శలు చేస్తోంది. అంతే తప్ప న ిర్మానాత్మక సహకారం ఇవ్వడం లేదు. విపక్షం అంటే విమర్శించడమే ఇక్కడి బిజెపి నేతలు నేర్చుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అన్ని అస్త్రాలను ప్రయోగించింది. తెలంగాణ అంటే కెసిఆర్..కెసిఆర్ అంటే తెలంగాణ అని బిల్డప్ ఇచ్చారు. అందుకే బిఆర్ఎస్, బిజెపిలకు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు అధికార పార్టీ అదే దూకుడు ప్రయోగిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులు, కాళేశ్వరం విషయంలో బీజేపీ తన వాదనను సమర్థంగా వినిపించడం లేదు. కేంద్రం నుంచి అందాల్సిన సాయం అందించడం లేదు. బిజెపి విమర్శల వెనక రాజకీయం ఉందా..రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయా అన్నది ప్రజలు బాగా ఆలోచిస్తూనే ఉంటారు. కృష్ణా ప్రాజెక్టులు అప్పగించడం లేదా కేంద్రం ఆధీనంలో ఉంచుకోవడం విషయంలో బిజెపి ఆడుతున్న రాజకీయాలు అంతాఇంతాకాదు. ఇక్కడున్న బిజెపి నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్‌లకు రాజకీయం తప్ప తెలంగాణ ప్రయోజనాలు పట్టడం లేదు. వివిధ సమస్యలపై దాటవేత ధోరణి ప్రదర్శించిన బీజేపీకి పార్లమెంట్ ఎన్నికలకు ముందు తీర్చలేని సమస్యగా మారిందని గుర్తించలేక పోయారు. ఇకపోతే బిజెపి నేలవిడిచి సాము చేస్తోంది. బిఆర్ఎస్ అలా చేసే చతికిల పడింది. 'కాంగ్రెస్ ముక్త భారత్' అన్న నినాదం తరవాత కాంగ్రెస్ బాగానే పుంజుకుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం సాధించింది. కాంగ్రెస్ ముక్త భారత్ అన్నది ప్రజల్లోంచిరావాలి. ప్రజలు మూకుమ్మడిగా బిజెపి మాత్రమే దేశానికి అవసరమని గుర్తించాలి. అలా జరగనప్పుడు బీజేపీ కలలు కంటున్న కాంగ్రెస్ ముక్త భారత్ సాధ్యం కాకపోవచ్చు. గత పదేళ్ల బీజేపీ నిర్వాకంలో ఏ రంగం ఎంత అధ్వాన్నస్థితిలో ఉన్నదో మోడీ ద్వయం కావచ్చు..రాష్ట్రాల్లో ఉన్న నేతలు కావచ్చు..ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజల ఆకాంక్షల ను నెరవేర్చామా లేదా అన్నది చెప్పాలి. ప్రత్యక్షంగా అనుభవిస్తున్న ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలను రాష్ట్రాల నాయకులు కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. సూచించాలి. ఎదురుపడి మాట్లాడే ధైర్యం లేకుంటా వినతిపత్రం రూపంలో అందచేయాలి. చేయలేని నాడు నేతలుగా ఉండడం తగదు.

## సస్పెన్స్ థ్రిల్లర్ ను తలపిస్తున్న పూణె కేసు

ముంబై, మే 29 ,దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పుణె పోర్షే కారు కేసు రోజుకో మలుపు తిరుగుతూ సస్పెన్స్ థ్రిలర్ ను తలపిస్తోంది. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న పుణె క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ససూన్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ అజయ్ తవాడే, డాక్టర్ హరి హర్నోర్ ను అరెస్ట్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే నిందితుడి నుంచి రక్తంను సేకరించిన ఫోరెన్సిక్ విభాగానికి పంపిస్తారు. కానీ ఫోరెన్సిక్ కు పంపిన రక్తం నిందితుడికి కాదని పుణె పోలీస్ కమిషనర్ అమితేష్ కుమార్ మీడియాకు వివరించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ..'మే 19వ తేదీ ఉదయం 11 గంటల సమయంలో ససూన్ ఆసుపత్రిలో మైనర్ అయిన నిందితుడి నుంచి తీసుకున్న రక్తనమూనాలను చెత్త బుట్టలో పడేసి, మరో వ్యక్తి శ్రీహరి హల్నార్ రక్తనమూనాను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు. ససూన్ ఆసుపత్రిలోని ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం హెచ్ఓడీ అజయ్ తవాడే సూచనల మేరకు శ్రీహరి హల్నోర్ దీన్ని మార్చినట్లు దర్యాప్తులో కనుగొన్నాం.' అని అమితేష్ కుమార్ చెప్పారు.ఇద్దరు డాక్టర్ల ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదం జరిగిన రోజు డాక్టర్ తవాడే, యువకుడి తండ్రి ఫోనులో మాట్లాడినట్లు దర్యాప్తులో తేలిందని కుమార్ మీడియాకు తెలిపారు.ప్రస్తుతం అబ్జర్వేషన్ హోమ్ లో ఉన్న మైనర్ ఆల్కహాల్ పరీక్షల్లో నెగెటివ్ వచ్చినట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే, ఆ రాత్రి అతను బార్ లో స్నేహితులతో కలిసి మద్యం తాగుతున్నట్లు సీసీటీవీ ఫుటేజీలో రికార్డు అయ్యింది.ఈ కేసు మద్యం మత్తులో చేసిన పొరపాటుగా తాము భావించడం లేదని, పూర్తి స్పృహతోనే చేసినదిగా భావిస్తున్నామని కమిషనర్ అన్నారు. రెండు బార్లలో పార్టీలు చేసుకున్న మైనర్ ఇరుకైన, రద్దీగా ఉండే వీధుల్లో నెంబర్ ప్లేట్ లేని కారును వేగంగా నడపడం పూర్తి స్పృహలో ఉన్నాడు. తన చర్య వల్ల ప్రజలు చనిపోతారని అతనికి తెలుసు.' కచ్చితమైన ఫలితాలను నిర్ధారించడానికి నిందితుడి రక్తం రెండు నమూనాలను ప్రమాదం తర్వాత వేర్వేరు సమయాల్లో పరీక్షించినట్లు నగర పోలీసు చీఫ్ తెలిపారు.మొదటి నమూనాలో అతని శరీరంలో ఆల్కహాల్ లేదని, అలాగే రెండో నమూనాలో కూడా అదే రిజల్ట్ రావడంతో అనుమానంతో డీఎన్ఏ పరీక్ష చేస్తే అసలు రక్తం ఆయనది కాదని తేలిందన్నారు. అంటే నిందితుడి బ్లడ్ కు బదులు మరో వ్యక్తి బ్లడ్ ఫోరెన్సిక్ కు పంపారని తేలిందని చెప్పారు.నిందితుడు ప్రముఖ రియల్టర్ కుటుంబానికి చెందిన సంపన్నుడని, అతడిని కాపాడేందుకు అతని తండ్రి, తాత న్యాయ వ్యవస్థను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారని సీపీ ఆరోపించారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద యువకుడి తండ్రిని పోలీసులు అరెస్ట్ చేశారు. కారు తానే నడిపానని చెప్పాలని డ్రైవర్ పై ఒత్తిడి తేవడంతో అతని తాతను కూడా అరెస్ట్ చేశారు. మైనర్ నిందితుడు రెండు బార్లలో మద్యం తాగుతున్నట్లు ఆధారాలు ఉన్నాయి. దీనికి తోడు బార్ల సిబ్బంది, యజమానులకు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో వైద్యులు బ్లడ్ షాంపిళ్లు మార్చారనేందుకు మరింత బలం చేకూరుతోంది.అశ్విని కోస్తా, అనీష్ అవధియా అనే ఇద్దరు టెక్కీలు బైక్ పై వెళ్తుండగా పోర్షే కారు వారి బైక్ ను వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన 15 గంటల్లోనే బాలుడికి షరతులతో బెయిల్ మంజూరైంది. రోడ్డు ప్రమాదాలపై 300 పదాల వ్యాసం రాయాలని, ట్రాఫిక్ పోలీసులతో 15 రోజులు పనిచేయాలని, తాగుడు అలవాటుకు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు.దీనిపై దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో జువెనైల్ జస్టిస్ బోర్డు ఆ ఉత్తర్వులను సవరించి అబ్జర్వేషన్ హోమ్ కు పంపింది. 17 ఏళ్ల 8 నెలల వయసున్న టీనేజ్ నిందితుడిని వయోజనుడిగా విచారించేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులు జువైనల్ బోర్డును కోరారు. ప్రస్తుతం ఈ విషయాన్ని పరిశీలిస్తున్నారు. ఇది ప్రమాదవశాత్తు కాకుండా హత్య అని, నింధితులను కఠినంగా శిక్షించాలని ఇద్దరు ఇంజినీర్ల కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఖనిజ సంపదను కొల్లగొడుతున్న కాషాయ పాలకులు : వీకే పాండ్యన్




ఒడిషా :జూన్ 9న ఒడిషా సీఎంగా భూమి పుత్రుడు ప్రమాణ స్వీకారం చేస్తారని బీజేడీ నేత వీకే పాండ్యన్ పేర్కొన్నారు. ఒడియా భాష మాట్లాడటమే కాదు ఒడిషా ప్రజల గుండెల్లో కొలువుతీరిన వ్యక్తి జూన్ 9న ఈ భూమి పుత్రుడు రాష్ట్ర సీఎంగా కొలువుతీరుతారని చెప్పారు. బొగ్గు రాయితీ విషయంలో కేంద్ర ప్రభుత్వ తీరును పాండ్యన్ తప్పుపట్టారు.ఒడిషా నుంచి రూ. 60,000 కోట్లు తీసుకుంటున్న కేంద్రం కేవలం రూ. 4000-5000 కోట్లనే తిరిగిఇస్తోందని, లాభాలన్నింటినీ కేంద్రమే మూటగట్టుకుంటోందని విమర్శించారు. బీజేపీ జాతీయ నాయకులు, సీఎంలు ఒడిషాను చుట్టేస్తున్నారని, కానీ కాషాయ పార్టీ రాష్టానికి ఏమీ చేయనందున వారి ప్రచార ప్రభావం అంతంతమాత్రమేనని అన్నారు. రాష్టానికి మొండిచేయి చూపిస్తున్న కేంద్రం ఒడిషా వనరులతో సుసంపన్న రాష్ట్రమని మొసలి కన్నీరు కారుస్తున్నారని పాండ్యన్ అన్నారు.గత 20 ఏండ్లుగా కేంద్ర పాలకులు బొగ్గు రాయల్టీని ఎందుకు సవరించడం లేదని ఆయన నిలదీశారు. ఒడిషా నుంచి కేంద్రం కొల్లగొడుతున్న వనరులు, నిధుల విషయం రాష్ట్ర ప్రజలకు అర్ధమైందని చెప్పారు. తమది ఖనిజ వనరులున్న రాష్ట్రమే అయినా వాటి నుంచి వచ్చే లాభాలను తాము తీసుకునేందుకు కేంద్రం అనుమతించడం లేదని దుయ్యబట్టారు. లాభాలన్నీ మీరు తీసుకుని మాకు కాలుష్యాన్ని మిగిల్చారని పాండ్యన్ ఆందోళన వ్యక్తం చేశారు.

## కేబినెట్‌లోకి మైనంపల్లి...?

మెదక్, మే 29, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల సంగ్రామం ముగిసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను లోక్‌సభ ఎన్నికల్లోనూ రిపీట్ చేయాలని, తెలంగాణలో మెజారిటీ ఎంపీ స్థానాలను 'చే'జిక్కించుకోవాలని టీపీసీసీ చీఫ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నీ తానై వ్యవహించారు. 15 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన సొంత జిల్లా మహబూబ్‌నగర్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ఏకంగా ఏడు సభలు నిర్వహించారు.ఎన్నికల సంగ్రామం ముగిసింది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఫలితాలతో సంబంధం లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టిపెట్టారు. ఇటీవలే కేబినెట్ మీటింగ్ నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీకి కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.పూర్తిస్థాయి పాలనను అందించేందుకు తెలంగాణలో ఖాళీగా ఉన్న కేబినెట్ స్థానాలు భర్తీ చేయాలని సీఎం నిర్ణయించారు. మొత్తం 17 స్థానాలకు 11 స్థానాలే భర్తీ చేశారు. ఇంకా ఆరు ఖాళీగా ఉన్నాయి. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత కేబినెట్ విస్తరణతోపాటు నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు, నేతల పనితీర, పార్టీ విధేయులకు ఇటు మంత్రిర్గంలో అటు పార్టీలో, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నారు.పూర్తిగా పాలనపై దృష్టి సారించేందుకు సీఎం రేవంత్ పీసీసీ పదవి నుంచి కూడా తప్పుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు అధిష్టానానికి సమాచారం ఇచ్చారు. తన వారసులుగా ఎవరిని నియమించాలో కూడా ప్రతిపాదించారు. ఎన్నికల ఫలితాల ఆధారంగా రేవంత్ ప్రతిపాదన ఆమోదం పొందే అవకాశం ఉందిఇక తెలంగాణ కేబినెట్‌లోకి యువ నేతలు తీసుకోవాలని కూడా కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. ఈమేరకు సీఎం రేవంత్‌కు సూచనప్రాయంగా సమాచారం అందించింది. యువతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలియజేసేందుకు ఇప్పటికే బల్మూరి వెంకట్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. ఇక కేబినెట్‌లోకి కూడా ఓ యువ ఎమ్మెల్యేను తీసుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలో అతి చిన్న వయస్కుడైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేరు తెరపైకి వచ్చింది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనంపల్లి హన్మంతరావు అనూహ్యంగా తనతోపాటు, తన కొడుకు రోహిత్‌కు టికెట్ తెచ్చుకున్నారు. ఎన్నికల్లో హన్మంతరావు ఓడిపోగా, రోహిత్ విజయం సాధించారు. ఇప్పుడు కేబినెట్‌లోకి యువ నేతను తీసుకోవాలని అధిష్టానం భావించిన నేపథ్యంలో తన కొడుకుకు మంత్రి పదవి దక్కేలా ఢిల్లీలో చక్రం తిప్పారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే రోహిత్ మంత్రి కావడం ఖాయం. అదే జరిగితే రోహిత్ రొట్టెముక్క తేనెలో పడినట్లే

## బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ కుమారుడి కారు బీభత్సం.. ఇద్దరు మృతి

లక్నో: మహిళా రెజ్లర్‌లను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలున్న రెజ్లింగ్ ఫెడరేషన్ మాజీ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ కుమారుడు కాన్వాయ్‌లోని కారు ఒక బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించారు. ఒక వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఉదయం బ్రిజ్ భూషణ్ కుమారుడు కరణ్ భూషణ్ సింగ్ కాన్వాయ్‌లోని ఎస్‌యూవీ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న 17 ఏళ్ల రెహాన్, 24 ఏళ్ల షాజాద్ మరణించారు. రోడ్డు వద్ద ఉన్న 60 ఏళ్ల సీతా దేవి గాయపడింది.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డ్రైవర్‌ను అరెస్టు చేసి ఎస్‌యూవీని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మరోవైపు ప్రమాదం జరిగిన సమయంలో కరణ్ భూషణ్ సింగ్ ఆ కాన్వాయ్‌లో ప్రయాణించాడా లేదా అన్నది నిర్ధారణ కాలేదు. బ్రిజ్ భూషణ్ కుటుంబం నిర్వహిస్తున్న విద్యా సంస్థ పేరు మీద ఆ వాహనం రిజిస్టర్ అయ్యిందని పోలీసులు గుర్తించారు. కాగా, బ్రిజ్ భూషణ్ సింగ్‌కు బీజేపీ టికెట్ నిరాకరించడంతో ఆయన కుమారుడు కరణ్ భూషణ్ సింగ్, కైసర్‌గంజ్ లోక్‌సభ స్థానం నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు.



## బీజేపీ విధానాలతో చిన్న పరిశ్రమలు చిన్నాభిన్నం : ప్రియాంక గాంధీ





న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో ఉపాధి కల్పన ఊసే లేదని కాగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ప్రియాంక హిమాచల్ ప్రదేశ్‌లోని కులులో జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు.పక్ష ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చిన్న మధ్యతరహా వ్యాపారాలను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. ఈ రంగంలోనే అత్యధిక ఉద్యోగాలు సమకూరుతాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో ఉపాధి కల్పనను పూర్తిగా విస్మరించారని ఆమె ఆరోపించారు.ఈ పరిస్థితిని నివారించేందుకు బీజేపీ విధానాలను మనం మార్చాల్సి ఉందని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. బీజేపీ విధానాలు చిన్న పరిశ్రమలు చితికిపోయేలా ఉన్నాయని అన్నారు. కాషాయ పాలకుల విధానాలతో చిన్న పరిశ్రమలు చిన్నాభిన్నం అవుతుంటే బిలియనీర్లు మరింత సంపద పోగేసుకుంటున్నారని ఆమె దుయ్యబట్టారు.

## అరుదైన గౌరవం అందుకోనున్న ఆర్మీ ఆఫీసర్ రాధికా సేన్

న్యూఢిల్లీ: భారతీయ ఆర్మీ ఆఫీసర్ రాధికా సేన్ అరుదైన గౌరవాన్ని అందుకోనున్నారు. కాంగోలో యూఎన్ పీస్‌కీపింగ్ మెషీన్‌లో పనిచేసిన ఆమెకు ప్రతిష్టాత్మక మిలిటరీ జెండర్ అడ్వకేట్ అవార్డును ప్రదానం చేయనున్నారు. యూఎన్ పీస్‌కీపర్‌గా మహిళలు, అమ్మాయిల హక్కుల కోసం ఆమె అసాధారణ పోరాటం చేశారు. 2000 భద్రతా మండలి తీర్మానం ప్రకారం కూడా ఆమెకు గుర్తింపు ఇవ్వనున్నారు. యుద్ధ ప్రాంతాల్లో లైంగిక వేధింపుల నుంచి మహిళల్ని రక్షిస్తున్న నేపథ్యంలో ఆర్మీ ఆఫీసర్‌కు అవార్డు అందజేయనున్నారు. యూఎన్ పీస్‌కీపర్స్ ఇంటర్నేషనల్ డే రోజున రాధికా సేన్‌కు అవార్డును ఇవ్వనున్నారు.

1. హిమాచల్‌ప్రదేశ్‌లో రాధికా సేన్ జన్మించారు. బయోటెక్నాలజీ ఇంజినీరింగ్‌లో ఆమె కెరీర్ ప్రారంభమైంది. భారతీయ ఆర్మీలో చేరే సమయంలో ఆమె బాంబే ఐఐటీలో మాస్టర్స్ డిగ్రీ చదువుతోంది.
2. 2023లో కాంగోలో చేపట్టిన పీస్‌కీపింగ్ మిషన్‌కు ఆమెను నియమించారు. ఎంగేజ్మెంట్ ప్లటూన్ కమాండర్‌గా ఆమె పనిచేశారు. 2024 ఏప్రిల్ వరకు ఇండియన్ రాపిడ్ డెవలప్మెంట్ బెటాలియన్‌లో చేశారు.
3. మిలిటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ద ఇయర్ అవార్డును అందుకున్న రెండో భారతీయ వ్యక్తిగా రాధికా సేన్ నిలిచారు. గతంలో మేజర్ సుమన్ గవాని ఈ అవార్డును అందుకున్నారు. ఆమె దక్షిణ సుడాన్ పీస్ మిషన్‌లో చేశారు. 2019లో ఆమెను సన్మానించారు.
4. యూఎన్ పీస్‌కీపింగ్ ఆపరేషన్స్‌లో సుమారు 6063 మంది భారతీయులు ఉన్నారు. మోనుస్‌కో మిషన్‌లో 1954 మంది చేశారు. దీంట్లో 32 మంది మహిళలు ఉన్నారు. మహిళ రక్షణ కోసం రాధికా సేన్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు.
5. లింగ సమానత్వం కోసం డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ ద కాంగోలో రాధికా సేన్ పనిచేశారు. చిన్న పిల్లలకు ఇంగ్లీష్ తరగతులను ఆమె నిర్వహించారు.



# కమలాపురంలో హోరాహోరీ పోరు

కడప, మే 29, టీడీపీ, వైసీపీల మధ్య హోరాహోరీ పోరు సాగింది. వైసీపీ నుంచి సీఎం జగన్ మేనమామ పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి మూడో సారిఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఆయన ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయన్న నమ్మకంతో ఉన్నారు పూర్తి నమ్మకంతో ఉన్నారట. మరో వైపు పుత్తా నరసింహారెడ్డి కుమారుడు పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, ఈ సారి టీడీపీ నుంచి పోటీకి దిగారు. ఎవరికి వారు ధీటుగా ప్రచారం చేశారు. ఆ క్రమంలో హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన రవీంద్రనాథ్‌రెడ్డి ఆశలు నెరవేరడం అంత ఈజీ కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.కడప జిల్లాలో జగన్ పోటీ చేసిన పులివెందుల నియోజకవర్గానికి ఎంత ప్రాధాన్యత ఉందో..కమలాపురం సెగ్మెంట్ కూడా అదే రేంజ్లో ఫోకస్ అవుతుంది. ముందు నుంచి కాంగ్రెస్ లేదా ఇండిపెండెంట్ అభ్యర్థులను ఆదరిస్తూ వచ్చిన కమలాపురం ఓటర్లు.. వైసీపీని వరుసగా రెండు సార్లు గెలిపించారు. ఆ సెగ్మెంట్లో తెలుగుదేశం పార్టీ ఇప్పటి వరకు రెండు సార్లు మాత్రమే గెలవగలిగింది. అలాంటి చోట రెండు సార్లు వరుసగా గెలిచిన వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి హ్యాట్రిక్ విజయంపై ధీమాగా ఉన్నారు .. ఆయన ముఖ్యమంత్రి జనన్‌ని స్వయానా మేనమామ కావడంతో జిల్లాలో కమలాపురానికి ప్రాధాన్యత పెరిగిందిగడిచిన ఐదు సంవత్సరాలలో వైసీపీ హయాంలో అమలు చేసినసంక్షేమ కార్యక్రమాలను ఫోకస్ చేసుకుంటూ రవీంద్రనాథ్ ప్రచారం నిర్వహించారు. అలాగే టీడీపీ అభ్యర్థి వ్యతిరేకులను తనవైపు తిప్పుకోవడానికి తెరవెనుక ప్రయత్నాలు చేశారు. వైసీపీ ఈసారి కూడా నవరత్నాల హామీలతోనే ఎన్నికల బరిలోకి దిగింది. ఇప్పటి వరకు ఎంత మంత్రి లబ్దిదారులకు ఎంతెంత మొత్తాలు అందించామో? మళ్లీ గెలిస్తే ఎంత ఇస్తామో చెప్పుకుంటూ ప్రచారంలో దూసుకుపోయే ప్రయత్నం చేశారు వైసీపీ అభ్యర్థి.కమలాపురం నియోజకవర్గంలో గడిచిన 5 సంవత్సరాలలోఎటువంటి అభివృద్ధి జరగలేదని అసంతృప్తి ప్రజల్లో వ్యక్తమవుతుంది. రవీంద్రనాథ్‌రెడ్డి మొదటి సారి గెలిచినప్పుడు వైసీపీ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఆ సానుభూతితో రెండోసారి గెలిపిస్తే.. అధికారంలో ఉండి కూడా నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. రవీంద్రనాథ్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదీకాక వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆయనపై అవినీతి ఆరోపణలు పెరిగిపోయాయి. ఇక సాయం కోసం తన దగ్గరకు వచ్చే వారిని కూడా ఆయన పట్టించుకోలేదని.. కేవలం తన సామాజికవర్గం వారికి మాత్రమే న్యాయం చేశారన్న విమర్శలు నియోజకవర్గవ్యాప్తంగా వినిపిస్తున్నాయి.ఎన్డీఏ కూటమి నుంచి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కమలాపురం నియోజకవర్గంలో పుత్తా నరసింహారెడ్డి తనయుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి బరిలో నిలిచారు. ఎన్నికలకు కొన్ని నెలల ముందు నుంచే టికెట్‌పై నమ్మకంలో పుత్తా కుటుంబసభ్యులు నియోజకవర్గంలో ఓటర్లందరినీ కలుస్తూ ప్రచారం నిర్వహించారు. సెగ్మెంట్‌లోని ప్రతి ఇంటినీ ఒకటికి రెండు సార్లు టచ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం గడిచిన ఐదు సంవత్సరాలుగా చేసిన అవినీతిని ఎండగడుతూ.. అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే వైఫల్యాన్ని ఎత్తి చూపుతూ ప్రజలతో మమేకమయ్యే ప్రయత్నం చేశారు.ఈ సారి కమలాపురంలో టీడీపీని మరింత బలోపేతం చేశామని ఈ సారి ఎట్టి పరిస్థితుల్లో గెలుస్తామన్న ధీమా పుత్తా ఫ్యామిలీలో కనిపిస్తుంది. 2004 నుంచి తమ కుటుంబం టీడీపీకే లాయల్‌గా ఉండటం. తన తండ్రి పుత్తా నరసింహారెడ్డి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయిన సానుభూతి .. ఈ సారి తన విజయానికి దోహదం చేస్తాయని చైతన్యరెడ్డి నమ్మకంతో ఉన్నారు. ఈసారి కమలాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమంటున్నారు.పుత్తా చైతన్య రెడ్డి ప్రధానంగా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లి మర్రిమండలం, చింతకొమ్మ దిన్నె మండలం, చెన్నూరు మండలం వంటి మేజర్ మండలాలలో వైసీపీ శ్రేణులను టీడీపీలో చేర్చుకుంటూ విస్తృతంగా ప్రచారం చేశారు. మరోవైపు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ..హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తెలుగింటి ఆడపడుచులకు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. యువనేత అయిన చైతన్యరెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడం ఇదే మొదటి సారి అయినా.. తన తండ్రితో కలిసి ముందు నుంచి ప్రజలకు అందుబాటులో ఉండేవారన్న గుడ్ విల్ ఉంది .. ఇచ్చిన మాట తప్పడు అని చైతన్య రెడ్డిపై మంచి అభిప్రాయం నియోజకవర్గ ప్రజల్లో ఉంది.మరోవైపు వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి రవీంద్రనాథ్‌రెడ్డి తాని ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్న విమర్శలు ఉన్నాయి.. ఏళ్ల తరబడి కమలాపురం నియోజకవర్గ ప్రజల ఆశ అయిన రైల్వే బ్రిడ్జిని నిర్మిస్తానని హామీ ఇచ్చిన రవీంద్రనాథ్‌రెడ్డి.. గెలిచాక ఆ విషయమే మర్చిపోయారని స్థానికులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారంట.. ఆ క్రమాంలోఈసారి అధికార పార్టీ వైసీపీపై ఉన్న ప్రజా వ్యతిరేకతను తెలుగుదేశం పార్టీ తన వైపు తిప్పుకుని గెలుపు దిశగా గట్టిగానే పావులు కదిపింది.గత నాలుగు ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి చైతన్య రెడ్డి తండ్రి పుత్తా నరసింహారెడ్డి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు .. రెండు సార్లు గెలుపు ముంగిట వరకు వచ్చి ఓడిపోయారు .. ఆ లెక్కలతో ఈ సారి చైతన్యరెడ్డి పోల్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని బూత్‌లను స్వయంగా పర్యవేక్షించారు.. ఆ క్రమంలో ఈ సారి 84.44 పోలింగ్ శాతం నమైదైందని.. గతం కంటే 20 వేల మంది ఓటర్లు పెరిగారని .. ఈ సారి ఎన్నికల్లో ఓటుకు నోట్లు వెదజల్లిన వైసీపీ వర్గాలుసైతం అదే ధీమాతో కనిపిస్తున్నాయి .


## పెడన మార్కెట్ యార్డు లో రైతుల అందోళన

పెడన పెడన శాసనసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సొంటి నాగరాజు ఆధ్వర్యంలో రైతులు అందోళనకు దిగారు. పెడన మార్కెట్ యార్డ్ నందు ఇన్పుట్ సబ్సిడీ విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని రైతులను అన్యాయం చేసి కనీసం సెంటు భూమిలేని వారికి ఎకౌంట్లో భారీ మొత్తంలో నగదు జమ చేసి భారీ స్కాం కి తెరలేపారని సొంటి నాగరాజ్ పేర్కొన్నారు. భూమి కలిగిన వ్యక్తులకు పంట నష్టం చేరకుండా చేసి తీవ్ర అన్యాయం చేశారని నాగరాజు మండిపడ్డారు. నష్టం వాటిలిన రైతులకు తగిన న్యాయం జరగాలని లేకుండే దీనిపై ఎంత దూరం వెళ్లడానికి అయిన సిద్ధమనిఅన్నారు. రైతు పక్షాన నిలబడి రైతుకు న్యాయం జరిగేలాగా చూస్తానని సొంటి నాగరాజ్ తెలిపారు. తదనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏవో పై మరియు కంప్యూటర్ సిబ్బందిపై రాతపూర్వకమైన వినతి పత్రం అందజేశారు..

# నోరు విప్పని టీడీపీ నేతలు

విజయవాడ, మే 29, ఎన్నికలు ముగిసి రోజులు గడుస్తున్నాయి. ఫలితాలు కూడా త్వరలోనే రానున్నాయి. మరి ఫలితాలపై తెలుగు తమ్ముళ్ల మౌనం ఎందుకు? అధినేత నుంచి కింది స్థాయి నాయకుల వరకు నోరు మెదపకపోవడం వెనుక కారణం ఏంటి.? మౌనం గెలుపునకు అంగీకారమా.? లేక పార్టీ స్ట్రాటజీలో భాగమా.? అసలేం జరుగుతందో తెలియక పసుపు నేతలు డైలమాలో పడిపోయారట. తెలుగుదేశం పార్టీ కేడర్?లో ఇప్పుడు కొత్త టెన్షన్ మొదలైందట. పోలింగ్ జరిగి అప్పుడే రెండు వారాలు గడిచినా.. పార్టీ నేతల్లో ఒకప్పటి ఉత్సాహం కనబడటం లేదట. దీనికి కారణం ఏంటో తెలియక పసుపు పార్టీ కార్యకర్తలు తెగ మదన పడిపోతున్నారు. ఎన్నికలు జరిగిన నాటి నుంచి ఇప్పటి వరకూ ఫలితాల విషయంలో ఆ పార్టీ నేతలెవరూ స్పందించకపోవడం వెనుక అసలు కారణం ఏంటా అని ఆందోళనలో ఉన్నారట. పోలింగ్?కు ముందు వరకూ తామే అధికారంలోకి వస్తున్నామంటూ పార్టీ అధినేత చంద్రబాబుతో పాటు ఇతర నేతలు కూడా తెగ ఊదరగొట్టేవారు. ఎన్నికల ప్రచారంలో కూడా ఇంకేముంది అధికారంలోకి వచ్చేశాం అనే విధంగా మాట్లాడేవారు. అలాంటిది ఇన్ని రోజులుగా మౌనం వహించడం వెనుక వ్యూహమా లేక ఇంకేదైనా కారణం ఉందా అని చర్చించుకుంటున్నారు..గతంలో ఎన్నికలు జరిగిన రోజు లేదా ఆ మర్నాడు పార్టీ అధినేత చంద్రబాబు మీడియా ముందుకొచ్చేవారు. ఫలితాలు ఎలా వస్తాయనేది ఊహిస్తూ తమ గెలుపుపై కామెంట్స్ చేసేవారు. కానీ ఈసారి మాత్రం చంద్రబాబు చిన్నమాట కూడా మాట్లాడలేదు. ప్రధాని మోడీ నామినేషన్ సమయంలో వారణాసి వెళ్లినప్పుడు మాత్రమే ఓ ఇంగ్లీష్ చానల్?తో మాట్లాడారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే అధికారంలోకి వస్తుందని చెప్పారు. అది మినహా ఇంకెక్కడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఆ తర్వాత చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్లిపోయారు. ఇక నారా లోకేష్, అచ్చెన్నాయుడు లాంటి వారు కూడా గెలుపుపై ఎలాంటి ప్రకటనలు చేయలేదు. ఇక పార్టీలో ఉన్న ఇద్దరుముగ్గురు నేతలు మాత్రం రాష్ట్రంలో జరగుతున్న రోజువారీ పరిణామాలపై ఈసీని లేదా డీజీపీని కలిసి ఫిర్యాదులు చేయడం మినహా ప్రభుత్వం ఏర్పాటుపై చిన్నమాట కూడా మాట్లాడటం లేదుఎన్నికల ఫలితాలపై అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు గెలుపుపై ధీమాగా ముందుకెళ్తున్నారు. గత ఎన్నికల కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు వస్తాయంటూ ఆ పార్టీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలు మరింత కాకపుట్టించాయి. ఓవైపు అధికార పార్టీ తమకున్న అంచనాలతో వేగంగా ముందుకెళ్తుంటే తమ పార్టీ నేతలు మౌనం ఎందుకు వహిస్తున్నారో తెలియక తెలుగు తమ్ముళ్లు టెన్షన్ పడిపోతున్నారట.

# అరకు కాఫీకి ఇంటర్నేషనల్ బ్రాండ్...




విజయనగరం, మే 29, అంతర్జాతీయ మార్కెట్లో అత్యంత డిమాండ్ ఉన్న అరకు వ్యాలీ కాఫీకి ఆర్గానిక్ బ్రాండ్ మరింత క్రేజ్ తేనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు పండించే అరకు వ్యాలీ కాఫీ, మిరియాలకు సేంద్రియధ్రువపత్రం(ఆర్గానిక్ సర్టిఫికేషన్) లభించింది. కేంద్ర ప్రభుత్వ ఆదీనంలోని వ్యవసాయ, ఆహారోత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ(అపెడా) ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీంతో ఏపీ గిరిజన సహకారసంస్థ(జీసీసీ) నాలుగేళ్లుగా చేస్తున్న కృషి ఫలించింది. దీనివల్ల గిరిజన రైతులు పండించిన కాఫీ, మిరియాలకు అంతర్జాతీయ మార్కెట్లో మరింత మంచి ధరలు దక్కనున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిడివిజన్ పరిధిలోని గొందిపాకలు, లంబసింగి, కప్పాలు క్లస్టర్లలో 1,300 మంది గిరిజన రైతులు 2184.76 ఎకరాల్లో పండిస్తున్న కాఫీ, మిరియాలకు సేంద్రియ ధ్రువపత్రం సాధించడం కోసం నాలుగేళ్లుగా కృషిజరిగింది. తొలుత గొందిపాకలు గ్రామానికి చెందిన రైతులు సేంద్రియ సాగులో ముందున్నారు. గ్రామంలోని రైతులంతా కలసి గిరిజన గ్రామ స్వరాజ్య సంఘంగా ఏర్పడి సేంద్రియ సాగుకు శ్రీకారం చుట్టారు.ఎరువులు వేయకుండా సేంద్రియ పద్ధతుల్లోనే కాఫీ, అంతర పంటగా మిరియాలను పండిస్తున్నారు. గొందిపాకలుతో పాటు లంబసింగి, కప్పలు గ్రామాల్లో రైతులతోనూ సమావేశాలు నిర్వహించిన జీసీసీ సేంద్రియ సాగును ప్రోత్సహించింది. దీంతో మూడేళ్లుగా క్రమం తప్పుకుండా స్కోప్ సర్టిఫికెట్ వచ్చేలా జీసీసీ కృషి చేసింది. మూడేళ్లపాటు దీనిపై సునిశిత అధ్యయనం పూర్తికావడంతో నాల్గో ఏడాది సేంద్రియ సాగు ధ్రువపత్రం జారీకి అపెడా ఆమోదం తెలిపింది. దీంతో తొలి విడతులో చింతపల్లి మండలంలోని 2,184.76 ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్న దాదాపు 1,300 మంది గిరిజన రైతులకు సేంద్రియ ధ్రువపత్రాలు అందించనున్నారు.ఇదే తరహాలో జీకే వీధి, పెదవలస, యెర్రచెరువులు క్లస్టర్లలో మరో 1,300 మంది రైతులు సుమారు 3,393.78 ఎకరాల్లో పండిస్తున్న కాఫీ, మిరియాలు పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్‌ప్రక్రియ కొనసాగుతోంది. వచ్చే ఏడాది జనవరి నాటికి వాటికీ సేంద్రియ ధ్రువపత్రాల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. కాగా, ఒక పంటకు సేంద్రియ ధ్రువపత్రం సాధించడం అంత తేలిక కాదు. ఇందుకు పెద్ద కసరత్తే ఉంటుంది.థర్డ్ పార్టీ వెరిఫికేషన్, ప్రతి విషయం ఆన్‌లైన్ వెరిఫికేషన్, ఆన్‌లైన్ అప్డేషన్, ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రం జియో ట్యాగింగ్, వాటన్నింటినీ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం వంటివి ఏ మాత్రం ఏమరుపాటు లేకుండా నిర్వహించాలి. వీటన్నిటినీ జీసీసీ అధికారులు సకాలంలో విజయవంతంగా పూర్తిచేశారు. వైఎస్ జగన్ ఆదేశాలతో జీసీసీ సమర్థంగా సేవలందిస్తోంది. ఇప్పటికే సేంద్రియ బ్రాండింగ్‌తో నాణ్యమైన పసుపు,తేనెను టీటీడీకి సరఫరాచేస్తున్నా. తాజాగా నాలుగేళ్ల కృషి ఫలించడంతో కాఫీ, మిరియాల సాగుకు సేంద్రియ సాగు ధ్రువపత్రం దక్కడం జీసీసీ చరిత్రలో మరో మైలురాయి. ఇది సాధించినందుకు గర్వంగా ఉంది. ?శోభ స్వాతిరాణి, చైర్‌పర్సన్, గిరిజన సహకార సంస్థ

# నల్లారి సోదరుల భవిష్యత్తు ఏంటీ

తిరుపతి, మే 29, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాత్రం అందరి దృష్టి నల్లారి సోదరులపైనే ఉంది. పీలేరు, రాజంపేట పార్లమెంటులో పోటీ చేస్తున్న నల్లారి బ్రదర్స్ ఓటమి లక్ష్యంగా పెద్దిరెడ్డి ఫ్యామిలీ ఫైట్ చేయడంతో ఆసక్తి నెలకొంది. రెండు చోట్లా మైనారిటీ ఓట్లే కీలకం కావడంతో నల్లారి బ్రదర్స్‌కు విన్నింగ్ ఛాన్స్ అంత ఈజీ కాదని వైసీపీ లెక్కలేస్తోంది. పెద్దిరెడ్డి ఫ్యామిలీపై వ్యతిరేకత నల్లారి అన్నదమ్ముల మధ్య ఐక్యతతో విజయం ఖాయమని కూటమి కాన్ఫిడెన్స్‌తో ఉంది.నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి. ఒకరు మాజీ ముఖ్యమంత్రి, మరొకరు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి. ఇద్దరు స్వయాన అన్నదమ్ములే, అయినా పార్టీలు మాత్రం వేరు. మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి రాజంపేట లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగితే, ఆయన సోదరుడు నల్లారి కిషోర్ పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా మూడోసారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. దీంతో అందరి చూపు ఈ రెండు నియోజకవర్గాలపైన పడింది.రాజకీయంగా పెద్దిరెడ్డి ? నల్లారి కుటుంబాల మధ్య వైరం కొనసాగుతుండటంతో ఇక్కడ పోటీ కూటమి ? వైసీపీ మధ్య కంటే పాత కాపుల మధ్య అన్నట్లు సాగింది. దీంతో నల్లారి సోదరుల పోరు పెద్దిరెడ్డి కుటుంబంపై అన్నట్లు ఆసక్తికరంగా సాగింది. పీలేరులో నల్లారి కిషోర్ పై చింతల రామచంద్రారెడ్డిని తిరిగి బరిలో నిలిపిన పెద్దిరెడ్డి, రాజంపేట పార్లమెంటు స్థానంలో బీజేపీ నుంచి బరిలో నిలిచిన నల్లారి కిరణ్ పై ఎంపీ మిథున్ రెడ్డిని పోటీలో దింపారు. దీంతో నువ్వా నేనా అన్నట్టు పోరు సాగింది.దాదాపు 5 దశాబ్దాలుగా నల్లారి, చింతల కుటుంబాల మధ్య సాగుతున్న రాజకీయ వైరం గత కొన్నేళ్లుగా నల్లారి, పెద్దిరెడ్డి కుటుంబాల మధ్య రాజకీయ శత్రుత్వంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆఖరి సీఎంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర విభజన తరువాత పదేళ్ల పాటు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగానే ఉండిపోయారు. అనూహ్యంగా రాజంపేట పార్లమెంటుకు బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలవడం, సిట్టింగ్ ఎంపీగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి హ్యాట్రిక్ కోసం పోటీ పడటంతో బిగ్ ఫైట్ నడిచింది.రాజంపేట పార్లమెంటు సెగ్మెంట్ లో కిరణ్, పీలేరు నియోజకవర్గం నుంచి నల్లారి కిషోర్ బరిలో ఉండటంతో ఫైట్ పీక్స్ కు చేరింది. 2014,



2019 ఎన్నికల్లో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు నుంచి పోటీ చేసి ఓడిపోగా, 2024 తిరిగి బరిలో నిలిచిన కిషోర్ ఢీ అంటే ఢీ అనే రీతిలో ఫైట్ ఇచ్చారు. మరోవైపు మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కూడా పెద్దిరెడ్డి టార్గెట్ గా పోటీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారం అంతా పెద్దిరెడ్డి, నల్లారి కుటుంబాలపై వ్యక్తిగత దూషణలు, సవాళ్లు, చాలెంజ్ లు, సత్య ప్రమాణాలుతో మాటల తూటాలు పేలగా, ప్రధాని నరేంద్ర మోదీ తోపాటు సీఎం జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లాంటి అగ్ర నేతల ప్రచారం మరింత హోరెత్తించింది.టీడీపీ అధినేత చంద్రబాబు రాజంపేట పార్లమెంట్ పరిధిలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి నల్లారి సోదరుల గెలుపు కోసం శ్రమించారు. పెద్దిరెడ్డి ఫ్యామిలీ టార్గెట్ గానే చంద్రబాబు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరగడం తమకు అనుకూలమంటే తమకే అనుకూలమన్న ధీమాతో రెండు కుటుంబాలు ఉన్నాయి.రాజంపేట లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో 16,33,759 మంది ఓటర్లు ఉండగా 13,17,747 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజంపేట పార్లమెంటు పరిధిలో దాదాపు 2.60 లక్షలకు పైగా మైనారిటీ ఓటర్లు ఉండగా, కీలకంగా మారిన మైనారిటీ ఓటింగ్ ను వైసీపీ, కూటమి తమకు అనుకూలంగా మార్చు కునేందుకు ప్రయత్నించాయి. మరోవైపు పీలేరు అసెంబ్లీలో 2,34,608 ఓటర్లు ఉండగా 1,90,234 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 81.09 శాతం మంది ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో తెలియదు కానీ పెద్దిరెడ్డి ? నల్లారి కుటుంబాల మధ్య జరిగిన బిగ్ ఫైట్ పై భారీ అంచనాలేఉన్నాయి. పెద్ద ఎత్తున బెట్టింగ్ లు కూడా నడుస్తున్నాయి. రాష్ట్ర విభజన తర్వాత 10 ఏళ్లు జనానికి దూరంగా ఉండి ఆస్తులు కాపాడుకునేందుకే కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నారని, జూన్ 4 తరువాత సూట్ కేస్‌తో హైదరాబాద్ బయలుదేరుతాడని పెద్దిరెడ్డి ఫ్యామిలీ, ఈ ఎన్నికలు పెద్దిరెడ్డి ఫ్యామిలీని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని నల్లారి కుటుంబం చేసిన సవాళ్లు, వార్నింగ్ లకు ఓటర్లు ఇచ్చే తీర్పే సమాధానం చెప్పాల్సింది..!

# గని లోన్ యాప్ ఆగడాలు

విజయవాడ, 29, లోన్ యాప్ నిర్వాహకుల ఆగడాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. ఈ యాప్ నిర్వాహకుల వేధింపులకు ఎంతో మంది బలి అవుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు పదుల సంఖ్యలో యువత,మహిళలు లోన్ యాప్ నిర్వాహకులు వేధింపులకు బలి అయ్యారు. ఈ తరహా యాప్‌ల్లో రుణాలు తీసుకోవద్దంటూ పోలీసులు, నిపుణులు హెచ్చరిస్తున్నా.. చాలా మంది రుణాలు తీసుకుంటూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.తాజాగా లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యార్థి మృతదేహం గుంటూరు జిల్లా తాడేపల్లి వద్ద కృష్ణా నదిలో లభ్యమైంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడకు చెందిన మురికింటి వంశీ ఇంజనీరింగ్ ఫైనలియర్ చదువుతున్నాడు. ఇంట్లో తెలియకుండా లోన్ యాప్‌లో పది వేలు రూపాయలు రుణం తీసుకున్నాడు. యాప్‌నిర్వాహకులు ఆ మొత్తాన్ని చెల్లించాల్సిందిగా కొద్దిరోజులు నుంచి వేధిస్తున్నారు.ఈ విషయాన్ని ఇంట్లో చెప్పేందుకు భయపడిన వంశీ ఈ నెల 25న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తాను చనిపోతున్నానంటూ కుటుంబ సభ్యులకు మెసేజ్ పెట్టాడు. ఆ తరువాత నుంచి ఫోన్ స్విచాఫ్ వచ్చింది. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు రెండు రోజులుగా గాలించారు. ఈ క్రమంలోనే తాడేపల్లి కృష్ణా నది వద్ద మొబైల్ ఫోన్, చెప్పులు, బైక్ కనిపించాయి. నదిలో గాలింపు చేపట్టగా వంశీ మృతదేహాన్ని గుర్తించారు. తండ్రి ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రుణ యాప్‌లు నిర్వాహకులు ఆగడాలు పెచ్చుమీరుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారి అవసరాలను ఆసరా తీసుకుని రుణ యాప్ నిర్వాహకులు భారీ మొత్తంలో దోచుకుంటున్నారని, తీసుకున్న అప్పులు చెల్లించినా పదుల రెట్లు వసూలు చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఫిర్యాదులు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఈ తరహా యాప్‌లను దేశంలో నిషేధించాలని, అప్పుడే ఈ తరహా మరణాలకు అడ్డుకట్ట వేయగలమన్న భావనను నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, సైబర్ నిపుణులు ఎంతగా అవగాహన కలిగిస్తున్నా.. చాలా మంది ఈ తరహా లోన్లకు మోసపోతున్నారు.

# 34 వ వార్డు లో డెంగ్యూ వ్యాధి కేసు నమోదు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 29- నంద్యాల పట్టణం లో 34 వ వార్డు లో డెంగ్యూ వ్యాధి కేసు నమోదు కావడంతో . హుటాహుటిన 34 వ వార్డు కు మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి. వార్డు హెల్త్ సెక్రటరీ. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్. శానిటేషన్ సూపరైజర్ వార్డు లో పర్యటిస్తూ ప్రజలకు పలు సూచనలు చేశారు. అలాగే పట్టణంలో 14-15--24-30-. వార్డు పరిధిలోని బుధవారం మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆయా కాల నీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. మంచినీటి సరఫరా, మురిగు కాల్వల్లో పూడిక తొలగింపు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని కమిషనర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కార చర్యలు చేపడుతామన్నారు. ఈయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. , ఏఈ తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 29- సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం లో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి మాట్లాడుతూ . పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధులు జ్వరం, డెంగు, మలేరియా, చికెన్ గున్యే గురి కాకుండా ముందస్తు -జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని. డ్రైనేజీ మరియు నీటిని నిల్వ చేసుకునే ప్రదేశాలలో బయోటిక్స్ లార్వి సైడల్ స్ప్రే ని ఉపయోగించుకోవాలని తెలియజేసారు.

# సలీం నగర్ లో రోడ్డు పైనే మురికి నీరు



విభారెన్యూస్నంద్యాలమాప్రతినిధి మే 29- సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సలీం నగర్ లో డ్రైనేజీ మురికి నీరు ప్రవహిస్తున్న ప్రాంతాన్ని బుధవారం పరిశీలించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఎఐటియుసి పట్టణ కార్యదర్శిడిశ్రీనివాసులుసలీంనగర్సిపిఐశాఖకార్యదర్శి భూమని శ్రీనివాసులు అజిత్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సచివాలయం ప్రక్కన డ్రైనేజీ లోని మురికి నీరు నెల నుండి రోడ్డుపై ప్రవహిస్తూ వాహనదారులకు పాదచారులకు అక్కడ నివసించే వారికిఇబ్బందిగాఉంటేఏమాత్రంమున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడందారుణమన్నారు.వెంటనేమున్సిపల్ అధికారులు కాలువలలో పూడికలు తీసి దోమల నివారణకు పాగింగ్ చేసి బ్లాక్ అయిన మోరిని రిపేరు చేసి సమస్యలను పరిష్కరించాలని సిపిఐ పట్టణ సమితిగా డిమాండ్ చేశారు

# మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి 07 రోజులు జైలు శిక్ష....

## నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 29-నంద్యాల పట్టణంలోని జగన్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ దగ్గర నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ వారి సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టు పడగా సదరు వ్యక్తులను విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసామని తెలిపారు , నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అర్ . రామభూపాల్ రెడ్డి గారి ముందు హాజరుపరచగా సదరు జడ్జి గారు ముద్దాయిలకు ఒక్కొక్కరికి 07 జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు .



# రూ. 25 వేల వస్తువులు కొనుగోలు ఉచితంగా బంగారం కాయిన్ పొందండి

## సత్య ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్ ఐఫోన్ 13 రూ.50 వేలకే





కర్నూలు నగరంలో సత్య షోరూం ప్రారంభోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి విభారే న్యూస్ మే 29కర్నూలు ప్రతినిధి: ఇప్పుడు మన కర్నూలు నగరంలో సత్య ఏజెన్సీస్ సరికొత్తగా 21వ షోరూంను నగర వాసులకు అందు బాటులోకి తెచ్చినట్లు ఆ సంస్థ ఎండి జాన్సన్ పేర్కొన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురుగా బైరెడ్డి కాంప్లెక్స్ నందు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి సత్య ఏజెన్సీస్ షోరూం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర హెడ్ సెంథిల్, సత్య ప్రాజెక్టు మేనేజర్ లిఖిత, ఆయా కంపెనీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నగరవాసులకు ఒకే ప్రాంతంలో అన్ని రకాల గృహప కరణాలు అందుబాటులోకి తెచ్చిన సంస్థ మన సత్య అని పేర్కొన్నారు. తద్వారా తగ్గింపు ధరలతో పాటు, సమయం వృధా కాకుండా ఉంచిం దన్నారు. సత్య ఎండి జాన్సన్, మాట్లాడుతూ మాట్లాడుతూ ఐ ఫోన్ ప్రియుల కల సహకారం చేసుకోవాలంటే ఇప్పుడు మన సత్యలో ఐఫోన్-13 రూ.50 వేలకే ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్ గా ప్రకటించడం జరిగింది. అంతే కాకుండా గృహోపకరణ వస్తువులైన 32 ఇంచుల టీవీ మొదలుకొని ఫ్రిజ్ లు, వాషింగ్ మెషిన్, ఏసీ, మిక్సీలు, మొబైల్ యాక్సెసరీస్ కొనుగోలు దారులకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రూ.25 వేల వస్తువులు కొనుగోలు ఉచితంగా బంగారం కాయిన్ పొందే అవకాశం మన సత్య కల్పిస్తుందని తెలపడానికి తనకెంతో గర్వంగా ఉందన్నారు. కొనుగోలుదారుల ముఖాల్లో చిరునవ్వులు చూడా లన్నదే మా అభిలాష అని జాన్సన్ పేర్కొన్నారు

# నందమూరి మోహన కృష్ణ నందమూరి రూప చే బైలుప్పల షఫీయుల్లా కు ఎన్టీఆర్ జాతీయ పురస్కారం ప్రధానం..

విభారే న్యూస్ మే 29. ఎమ్మిగనూరు.తెలుగువారి ఆత్మగౌరవం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా మంగళవారం రాత్రి హైదరాబాద్ నగరం మండలి పిచ్చులపల్లి సుందరయ్య విజ్ఞాన మందిరం నందు నందమూరి మోహనకృష్ణ, నందమూరి రూప, టీడీ జనార్ధన్, బిక్కీ కృష్ణ గారు, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నివాసి రంగస్థల కళా సేవకులు బైలుప్పల షఫీయుల్లా కు ఎన్టీఆర్ జాతీయ పురస్కారం శాలువా కప్పి మేమెంటో ప్రశంసా పత్రం ప్రధానం చేశారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ఉభయ తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించిన నిష్ణాతులకు పురస్కారాలు అందజేయడం జరిగింది. ఎన్టీఆర్ జాతీయ పురస్కారాల ప్రధానోత్సవానికి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి చంద్రకుమార్,ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ మాజీ కౌన్సిలర్ కొలకలూరి ఇనాక్, ప్రముఖ రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి ప్రముఖులు హాజరై ఎన్టీఆర్ జీవిత విశేషాలపై పుస్తకాలపై సమీక్ష జరిపారు. ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని అందుకున్న సందర్భంలో తన తండ్రి నిరంతరం ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారని బడుగు బలహీనవర్గాల పక్షపాతి, మహిళల పట్ల ప్రత్యేక గౌరవం చూపేవారని వారికి అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించినటువంటి మహనీయుడు యుగపురుషుడు కారణజన్ముడు నందమూరి తారక



రామారావు జీవితం యువ రాజకీయ నాయకులకు ఆదర్శమని నందమూరి మోహనకృష్ణ సభలో మాట్లాడారు. తాతగారు నందమూరి తారకరామారావు గారు తెలుగుజాతి ఆత్మగౌరవం దశదిశల వ్యాపింపజేసిన మహా రుషి అని నేటి యువతరానికి ఆదర్శమని నందమూరి తారక రామారావు మనవరాలు నందమూరి రూప గుర్తు చేసుకున్నారు. జాతీయస్థాయిలో నందమూరి తారక రామారావు గారి జీవిత విశేషాలను రాజకీయ అనుభవాలను నేటి తరానికి అందజేసే పుస్తక రూపంలో పొద్దపరుస్తామని, ట్యాంక్బండ్ రోడ్లో 100 అడుగుల నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నామని నిర్వాహకులు టీడీ జనార్ధన్ బిక్కీ కృష్ణ అన్నారు. జాతీయస్థాయిలో ఉభయ రాష్ట్రాల నుండి విచ్చేసిన సమాజ సేవకులకు కళాశాలలకు ప్రజా సేవకులకు ఎన్టీఆర్ జాతీయ పురస్కారాలను కమిటీ



సభ్యులు అందజేశారు. కవులు కళాకారులు రచయితలు నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

# ఓట్ల లెక్కింపుకు .... పకడ్బందీగా ఏర్పాట్లు...



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 29-జూన్ 4న నిర్వహించే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడికి పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు పేర్కొన్నారు.బుధవారం పాణ్యం మండలం నెరవాడ గ్రామం సమీపంలోని ఆర్జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు అనుసంధానంగా కౌంటింగ్ కేంద్రాలలో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక రచన సిద్ధం చేసి ఆ మేరకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి నియోజకవర్గానికి అసెంబ్లీ సెగ్మెంట్ కు ఒక కౌంటింగ్ హాలు, పార్లమెంటు సెగ్మెంట్ కు ఒక కౌంటింగ్ హాల్ చొప్పున 12 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేకంగా మరొక కౌంటింగ్ హాల్ ను కూడా సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి హాల్ కు 14 టేబుల్ చొప్పున... రౌండ్ల వారీగా అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలను వెల్లడిస్తామన్నారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీకి 74 టేబుళ్లు, పార్లమెంటుకు 75 టేబుళ్లు.... పోస్టల్ ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీకి 21 టేబుళ్లు, పార్లమెంటుకు 17 టేబుళ్ల చొప్పున ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి జూన్ 4వ తేదీ సాయంత్రం 5 నుండి 6 గంటల లోపల పూర్తవుతుందన్నారు. కౌంటింగ్ హాలులో ఓట్ల లెక్కింపు సజావుగా, సౌకర్యవంతంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామన్నారు.అన్ని స్ట్రాంగ్ రూములకు సిసి కెమెరాలతో కనెక్ట్ చేయబడి కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా 24/7 నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్ల నియామకానికి సంబంధించి 75 శాతం పూర్తయిందన్నారు. కౌంటింగ్ నిర్వహణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణ తదితర అంశాలపై రాజకీయ పార్టీలతో రెండుసార్లు సమావేశాలు నిర్వహించి భారత ఎన్నికల సంఘం విధి విధానాలపై వివరించామని కలెక్టర్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.

# కౌంటింగ్ రోజు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు...డీఎస్పీ శ్రీనివాలు



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-మే 29 డోన్ పట్టణం షాదీ ఖానా లో బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డోన్ నియోజకవర్గ అన్ని రాజకీయ పార్టీల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ శ్రీనివాసులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేదీ 04-06-2024 న అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కొరకు ఎవరైనా కానీ మండల కేంద్రానికి గాని నియోజకవర్గ కేంద్రానికి గాని అలాగే జిల్లా కేంద్రానికి గాని ఎవరు వెళ్లడానికి వీలు లేదు అలాగే ఆరోజు 144 సెక్షన్ అమలులో ఉంటుంది అలాగే 30 యాక్ట్ కూడా అమలులో ఉంటుందని తెలియజేశారు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసు వారి అనుమతి లేకుండా బాణసంచారా పేల్చటం డీజే లు పెట్టడం కేకలు పెడుతూ ఈలలు వేయటం ఇతరులపై రంగులు వేయటం రెచ్చగొట్టడం రాళ్లు ఇతరత్రా మారనాయుధాలతో తిరగడం సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా పోస్టు చేయడం మద్యం పంపిణీ చేయడం విందులు ఏర్పాటు చేయడం ఊరేగింపులు ఏర్పాటు చేయటం గెలిచినవారు సంతోషంతోను ఓడిన వారు బాధతోను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో డోన్ డివిజన్ సిఐలు ఎస్ఐలు మరియు అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190